


www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

ఆదివారం 3, ఆగస్టు 2025 పేజీలు: 04


# మారుమూల గ్రామాలకు నాణ్యమైన విద్యుత్ అందించడమే



# ప్రభుత్వ లక్ష్యం

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్ న్యూస్):

మారుమూల గ్రామాలకు సైతం నాణ్యమైన నిరంతర విద్యుత్ అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. శనివారం చిన్నంబావి మండలం వెలటూర్ గ్రామంలో 2.2 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రాన్ని ఆయనతో పాటు రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రణాళికా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి, ఎన్పీడీసీఎల్ సిఎండి ముషారఫ్ అలీ ఫారూకి, ఎమ్మెల్యేలు మేఘారెడ్డి, కూచుకుళ్ళ రాజేష్ రెడ్డిలు ప్రారంభించారు. అలాగే పానగల్ మండల పరిధిలో


మిగతా 2లో..




# జాతీయ సౌత్ ఇండియన్ ఛాంపియన్స్‌కు చిన్నారులు


వివరాలు 2లో..




# కలం న్యాయం కోసం నిప్పులా రాస్తుంది

గిరిజన జర్నలిస్టులకు దిశానిర్దేశం చేసిన ఎమ్మెల్యే భూక్యా మురళీనాయక్..




వివరాలు 2లో..

# మారుమూల గ్రామాలకు సైతం నాణ్యమైన విద్యుత్ అందించడమే ప్రభుత్వ లక్ష్యం

(మొదటిపేజీ తరువాయి..)

49.86 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న 132/33 కెవి విద్యుత్ ఉపకేంద్రానికి జమ్మాపూర్ లో కోట్ల వ్యయంతో నిర్మించనున్న 33 బై 11 కెవి విద్యుత్ ఉపకేంద్రానికి కొల్లాపూర్ లో శంకుస్థాపనలు చేశారు. నాగర్ కర్నూల్ జిల్లాలోని కోడేరు మండలంలో మైలారం, మాచుపల్లి, పసుపుల, పెద్దకొత్తపల్లి మండల పరిధిలోని వెన్న చర్ల, మరికల్ గ్రామాలకు మరో నాలుగు సబ్ స్టేషన్లు శంకుస్థాపన చేశారు. వెల్లటూరు గ్రామంలో ప్రారంభించిన విద్యుత్ సబ్స్టేషన్ ద్వారా మూడు లీడర్లతో 950 బోరు బావులు 600 డొమెస్టిక్ కనెక్షన్లు ఇవ్వడానికి ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో ఎస్పీ రావుల గిరిధర్, అదనపు కలెక్టర్ సుబ్రహ్మణ్యం, గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవర్ధన్ సాగర్, కొత్త కళ్యాణ్ రామ్, జూపల్లి అరుణ్, రాజేంద్రప్రసాద్, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.





# కలం న్యాయం కోసం నిప్పులా రాస్తుంది

- కలం గొంతుకగా మారిన అస్త్రం
- గిరిజన జర్నలిస్టులకు దిశానిర్దేశం
- ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్

మహబూబాబాద్, (ఫోకస్ న్యూస్ ప్రతినిధి /ఓరుగంటి సైదులు) ఆగస్ట్ 02:

ట్రైబల్ జర్నలిజానికి కొత్త దిశను చూపేలా గిరిజన విలేఖరులు ముందడుగు వేయాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ అన్నారు. మహబూబాబాద్ పట్టణంలో శుక్రవారం నిర్వహించిన ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ (టిడబ్ల్యూజేఏ) జిల్లా ద్వితీయ మహాసభ కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కలం న్యాయం కోసం నిప్పులా రాస్తుందని, కలం గొంతుకగా మారిన అస్త్రం అని పేర్కొన్నారు. "గిరిజనుల సమస్యలు, ఆకాంక్షలు ప్రభుత్వ దృష్టికి చేరాలంటే మీరు రాత్రి పగలు తేడా లేకుండా పని చేయాలి. గిరిజన సంస్కృతి, సంప్రదాయాలను ప్రపంచానికి తెలియజేసేందుకు మీ కలం కత్తికంటే పదునుగా మారాలి. మీరు నిప్పులా నిలవాలి. అన్యాయాన్ని ఎదుర్కొనే ధైర్యాన్ని కలం ద్వారా చాటాలి. గిరిజన జర్నలిస్టుల ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు ప్రభుత్వం ప్రతి సమయంలో మద్దతుగా ఉంటుంది" అని తెలిపారు. టిడబ్ల్యూజేఏ జిల్లా కన్వీనర్ బానోత్ లక్ష్మణ్ నాయక్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం హర్షనీయం అన్నారు ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఏ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తేజవత్ రవి నాయక్, రాష్ట్ర కమిటీ సభ్యులు తాటి సుదర్శన్, ఆహ్వానకమిటీ కో-కన్వీనర్లు మహేందర్ నాయక్, వెంకటేష్, బాలు నాయక్, బోడ శరత్ నాయక్, మోహన్ నాయక్, శ్రీనివాస్, మండల స్థాయి విలేఖరులు, ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ సౌత్ ఇండియన్ ఛాంపియన్స్ చిన్నారులు

ఫోకస్ న్యూస్, (సంగారెడ్డి జిల్లా)-ఆగస్టు 2:

జూలై 27న సంగారెడ్డి (ఖేల్ ఇండియా సిటీ, ఉష్ ఉమెన్స్ లీగ్ బి 2025 భారత ప్రభుత్వము) ఉష్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ, తెలంగాణ ఒలంపిక్ అసోసియేషన్ సమక్షంలో గ్రాడ్ మాస్టర్ ఎండి సాజిద్ మాస్టర్, శిక్షకురాలు బి.లావణ్య మాస్టర్, సమక్షంలో చిన్నారి గడ్డమేడి స్రవంతి వేట్ కేటగిరి (28 KGS) పంతులు తనుశ్రీ వెయిట్ కేటగిరి (32KGS) జక్కన్న గారి భవ్య శ్రీ, వెయిట్ కేటగిరి (36 KGS) సబ్ జూనియర్ మూడవ స్థానం కాంస్య పథకాలు గెలుచుకున్నారు. అంతేకాకుండా వీరు జాతీయ సౌత్ ఇండియన్ చాంపియన్ కు ఎంపికయ్యారు వీరికి చిన్నారుల పాఠశాల శ్రీ రేసింగ్ కిడ్స్ తరపున కరస్పాండెంట్ శ్రీమతి హైమావతి , ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి స్వాతి ,సిబ్బంది అభినందనలు తెలిపారు.



# నేడు ఆర్యవైశ్య రాజకీయ రణభేరి

- రండి కదలి రండి చేయి చేయి కలుపుదాం
- ఆర్యవైశ్య రాజకీయ రణభేరిని విజయవంతం చేద్దాం
- ఆర్యవైశ్య మండల సంఘం అధ్యక్షులు మహంకాళి వెంకటేశ్వర్లు

మద్దిరాల, (ఫోకస్ న్యూస్ ప్రతినిధి/ఓరుగంటి సైదులు)-ఆగస్టు 02:



నేడు హైదరాబాద్ నాంపల్లి గ్రౌండ్లో ఏర్పాటుచేసిన వైశ్య వికాస వేదిక వ్యవస్థాపకులు కాచం సత్యనారాయణ గారి ఆధ్వర్యంలో జరుగు ఆర్యవైశ్య రాజకీయ రణభేరి సమావేశానికి సూర్యాపేట జిల్లా నుండి సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వ రరావు ఆధ్వర్యంలో జిల్లా నుండి అన్ని మండలాల ఆర్యవైశ్య సోదరులు కదం తొక్కుతూ చే యి చేయి కలుపుతూ మేమెంతో మాకంత అనే నినాదంతో ముందుకు వెళుతున్న ఆర్యవైశ్య నాయకుల పోరాట పటిమకు మద్దతిస్తూ జిల్లాలోని ఆర్యవైశ్య సోదరులందరూ హాజరై రణభేరి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మద్దిరాల మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మహంకాళి వెంకటేశ్వర్లు అన్నారు. ఓబీసీలో అత్యధికంగా 15% ఉన్న ఆర్యవైశ్యులు ఐదు శాతం మంది ఉన్నారు. రాజకీయాలలో వెనుకబడి ఉన్న మనం అవకాశం ఉన్నచోట స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేసి ఆర్యవైశ్య సత్త చాటాలని ప్రభుత్వం నుండి మనకు రావలసిన వాటాను మనం పొందేటందుకు పోరాటం చేయాలని రాజకీయ రణభేరి కార్యక్రమాన్ని ప్రతి ఒక్క ఆర్యవైశ్యుడు ముందుకు వచ్చి పోరాడాలని అన్నారు. జిల్లా అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ఇమ్మడి సోమనరసయ్య, కోశాధికారి చల్లా లక్ష్మీకాంత్, జిల్లా ఉపాధ్యక్షులు బండారు రాజా, కార్యదర్శి నూనె నాగన్న, ఉపాధ్యక్షులు తాటికొండ సీతయ్య,మహంకాళి సోమయ్య, మహంకాళి ప్రణీత్, బ్రహ్మదేవర బిక్షం, బ్రహ్మదేవర శ్రీనివాస్, మాడుగుల శంకర్, తోట సురేష్, నోముల పాపారావు, శ్రీరామ్ రామ్ కుమార్, మహంకాళి, సూర్యనారాయణ, మహంకాళి రమేష్, నోముల మహేష్ ధారం మో హన్, అజయ్ వీరేశం పాల్గొనే సమావేశాన్ని విజయవంతం చేయగలరని కోరుచున్నాను.





# స్నేహితుల దినోత్సవం స్పెషల్..

- మేమున్నాం.. మాట కాదు, మమకారం
- పదో తరగతి స్నేహితుల ఔన్నత్యం
- పేదలకు అండగా సేవా కార్యక్రమాలు

పెద్దవంగర, (ఫోకస్ న్యూస్ ప్రతినిధి/ఓరుగంటి సైదులు)-ఆగస్టు 02:

వారంతా ఒకే బ్యాచ్‌లో చదువుకున్న చిన్ననాటి మిత్రులు. జీవిత పాఠాలు వేరువేరు మార్గాల్లో నేర్చుకుం టున్నా, వారి హృదయాలను ఒక్కదారిలో కలిపినది స్నేహ బంధమే. మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండలంలోని చిట్యాల గ్రామానికి చెందిన జెడ్పీ హైస్కూల్ 2007-08 పదో తరగతి పూర్వవిద్యార్థులు సేవా కార్యక్రమాలు చేస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు. చిన్ననాటి మైత్రీని ఆధునిక సాంకేతికతతో పదిలం చేసుకుంటూ, 60 మందికి పైగా మిత్రులు వాట్సాప్ గ్రూపు ద్వారా సేవా కార్యక్రమాలను సమన్వయం చేస్తున్నారు. తమ మిత్రుల కుటుంబాల్లో ఎవరైనా మృతి చెందితే ఆర్థికంగా అండగా నిలుస్తూ, చదువుతున్న పేద విద్యార్థులకు విద్యా సామగ్రి అందిస్తూ, విపత్తుల్లో సైతం మానవతా విలువలు చాటుతూ ఓ ఉదాత్త ఉదాహరణగా నిలుస్తున్నారు.

**ఆపదలో మిత్రుల కుటుంబాలకు అండగా..:** చిట్యాల గ్రామానికి చెందిన మందపురి అనిల్ తండ్రి మృతికి రూ.10 వేలు, బానోతు జేతిరామ్ తండ్రి సూర్య మృతి సందర్భంగా రూ.10 వేలు, కందుల మహేందర్ తండ్రి మృతి చెందగా రూ.10 వేలు, ఆవుల మహేశ తండ్రికి రూ.10 వేలు, దరావత్ నరేష్ తల్లి మృతికి రూ.5 వేలు, అనుకోకుండా మరణించిన మిత్రుడు ఈదురు ప్రేమ్‌కుమార్ కుటుంబానికి రూ.20 వేలు, పిట్టల నరేష్ కుటుంబానికి రూ.10 వేలు ఆర్థిక సహాయం అందించారు.

**విద్యార్థుల భవిష్యత్తుకు వారంతే వెలుగు:** తమ పూర్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నోటుపుస్తకాలు, పెన్సిల్లు, వాటర్ బాటిల్స్ వంటి విద్యా సామగ్రిని అందజేశారు. కరోనా కాలంలో 150 మందికిపైగా నిరుపేదలకు నిత్యావసర వస్తువులు అందించి మానవతా మూర్తులుగా గుర్తింపు పొందారు.

**స్నేహం ఒక్కడితో ఆగదు.. సమాజానికీ చేరుతుంది:** ఇలాంటి ఉదాత్త స్నేహం, సేవా ధర్మం ఈ కాలంలో అరుదు. "మేమున్నాం" అనే మాటను మాటకే పరిమితం చేయకుండా, ప్రతి చర్యలో మిత్రత్వానికి అర్థం చెబుతున్నారు. ఈ మిత్రుల తోడ్పాటు అందరికీ స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని పలువురు పేర్కొంటున్నారు.



# తల్లిపాలే శిశువుకి మొదటి టీకా

## -ఉప్పరగూడెంలో తల్లిపాల వారోత్సవం సందడి
## -కార్యక్రమంలో పాల్గొన్న ఐసిడిఎస్ సిడిపిఓ కమలాదేవి



**పెద్దవంగర ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు ఆగస్టు 02**

తల్లిపాలు శిశువు జీవితానికి ఆరోగ్యబద్ధమైన తొలి బాట అని, పుట్టిన వెంటనే తల్లిపాలను ఇవ్వడం వల్ల శిశువు ఆరోగ్యం మన్నికగా ఉంటుందని ఐసీడీఎస్ సీడీపీఓ కమలాదేవి తెలిపారు. శనివారం మండలం లోని ఉప్పరగూడెం గ్రామంలో తల్లిపాల వారోత్సవాలు ఘనంగా జరిగాయి. ఐసీడీఎస్ సూపర్వైజర్ శోభ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గర్భిణులు, బాలింతలు, చిన్నారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



కమలాదేవి మాట్లాడుతూ.. "తల్లిపాలు పుష్కలంగా పోషకాలు కలిగినని, ఇవి శిశువు ఆకలిని తీర్చడమే కాకుండా, అనేక వ్యాధులనుంచి రక్షణ కలిగిస్తాయన్నారు. మొదటి ఆరు నెలలు పూర్తిగా తల్లిపాలను ఇవ్వడం ద్వారా మాతాశిశు ఆరోగ్యాన్ని మెరుగుపరచవచ్చు" అని తెలిపారు. తల్లిపాల ప్రాధాన్యతపై గ్రామస్థులకు అవగాహన కల్పించేందుకు ప్రతి ఏటా రాష్ట్ర ప్రభుత్వం తల్లిపాల వారోత్సవాలను నిర్వహిస్తోందని గుర్తు చేశారు.

ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ మండల అధ్యక్షుడు తంగెళ్లపల్లి మల్లికార్జున చారి అంగన్వాడీ టీచర్లతో కలిసి చిన్నారులకు పలకలు అందించి అక్షరాభ్యాసాన్ని ప్రారంభించారు. గర్భిణులు, బాలింతలకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు.

కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు ఏదునూరి శ్రీనివాస్, ఎడవెల్లి మధుసూధన్ రెడ్డి, రాపోలు శ్రీనివాస్, అంగన్వాడీ టీచర్లు రంగు అంబిక, యాదమ్మ, కొడకంటి యామిని, జాటోతు మమత, ఎడవెల్లి మంజుల, ఏదునూరి రేణుక, మెట్టు నీలవేణి, అన్నపురం సరళ, నరసింహా సుల్తాన్ అండాలు, యాకలక్ష్మి, రేణుక, రమ దేవి, సంధ్యారాణి, మంజుల సునీత, సుకన్య తదితరులు పాల్గొన్నారు.



# చెరువులకు బ్రాంచ్ కెనాల్ ద్వారా నీటిని వదలాలి

## -రైతు అల్వాల వెంకటరెడ్డి

**పెద్దమందడి నేటి ఫోకస్ న్యూస్:**

పెద్దమందడి మండలంలోని వివిధ గ్రామాల చెరువులకు బ్రాంచ్ కెనాల్ ద్వారా సాగునీటిని విడుదల చేయాలని అల్వాల గ్రామానికి చెందిన రైతు మాలపల్లి వెంకటరెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శనివారం సోలిపురం మీదుగా వీరయ్య పల్లి బ్రాంచ్ కెనాల్ ను పరిశీలించి ఆవేదన వ్యక్తం చేశారు. ఎగువన భారీ వర్షాలు కురిసి వరదలు ఉధృతంగా రావడంతో జూరాల ప్రాజెక్టు నిండుకుండలా మారింది. ఉధృతంగా వచ్చిన వరద ధాటికి అధికారులు పలుమార్లు గేట్లు తెరిచి నీటిని దిగువకు వదిలారు. శ్రీశైలం నిండుకుండలా ఉన్నప్పటికీ లిఫ్టుల ద్వారా నీటిని ఎగువకు పంపింగ్ చేసి వాటి నుండి బ్రాంచ్ కెనాల్ ల ద్వారా చెరువులు నింపాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే చెరువుల కింద వరి నాట్లు వేసి నెల రోజులు గడుస్తున్నప్పటికీ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తూ పట్టించుకోవడంలేదని విమర్శించారు. త్వరలోనే బ్రాంచ్ కెనాల్ ద్వారా చెరువులు నింపకుంటే చెరువుల కింద నాటిన వరి నాట్లు పూర్తిగా ఎండిపోయి రైతాంగం తీవ్రంగా నష్టపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు.

# ఫ్రెండ్‌షిప్ డే అనగానే..





స్నేహితుడు అంటే అవసరానికి కాదు%ొ% మన హృదయానికి దగ్గరవాడిగా ఉండే వాడు. జీవితంలో తొలి ఆనందాన్ని పంచుకునే వాడు, మొదటి బాధను అర్థం చేసుకునే వాడు స్నేహితుడే. కష్టకాలంలో తొంగి చూసే బంధుత్వాలన్నీ మరుగున పడినా, నిజమైన ఫ్రెండ్ మాత్రం అడ్డుకుంటాడు వట్టుకుంటాడు నిలబడతాడు.

ఈ లోకంలో మనల్ని తీర్పు వేయకుండా అంగీకరించే వ్యక్తి స్నేహితుడు. అతనికి మనం గొప్పవై ఉండాలి అనే అస్తిత్వమే ఉండదు%ొ% మనతో కలిసి ఉండాలి అనే ఆశ ఉంటుంది.

ఫ్రెండ్‌షిప్ డే మనకు గుర్తు చేస్తుంది ఒక ఫోన్ కాల్, ఒక మెసేజ్, ఒక స్మైల్ ఎంత పెద్ద మద్దతుగా మారతాయో.

అందుకే..

"అవసరాల కోసం స్నేహం చేసే వారిని నమ్మకు నిజమైన ఫ్రెండ్‌ను ఎప్పుడూ మరవకు!"

ఈ రోజు మనకు అండగా నిలిచిన, అర్థం చేసుకున్న, నమ్మిన ప్రతి స్నేహితుడికి మన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజెప్పే రోజు.

**హ్యాపీ ఫ్రెండ్‌షిప్ డే!**

# 90 రోజుల మీడియేషన్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి





## -జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ

**మహబూబాబాద్, ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు ఆగస్ట్ 02**

లఘు వివాదాలను శాంతియుతంగా పరిష్కరించేందుకు రూపొందించిన 90 రోజుల మీడియేషన్ కార్యక్రమాన్ని ప్రజలు, అధికారులు పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ అన్నారు. శుక్రవారం జిల్లా కోర్టు ప్రాంగణంలో రెవిన్యూ, పోలీస్ శాఖల అధికారులతో జరిగిన సమన్వయ సమావేశాన్ని ఆయన ఉద్దేశించి మాట్లాడుతూ, క్రిమినల్ కేసులను వేగంగా పరిష్కరించేందుకు ఖైదీలను కోర్టులో సకాలంలో హాజరుపరచడం, పెండింగ్ వారెంట్లను తొందరగా పరిష్కరించడం, సాక్షులను నిర్దిష్ట సమయానికి కోర్టుకు తీసుకురావడం అవసరమని స్పష్టం చేశారు. విచారణాధికారులు తమ విచారణలను వేగంగా పూర్తిచేసి కోర్టులకు అవసరమైన సమాచారం అందించాల్సిన బాధ్యత ఉందన్నారు. ఈ ఏడాది సెప్టెంబర్ 13న జరగనున్న జాతీయ లోక్ అదాలత్‌లో పెద్ద సంఖ్యలో కేసులు పరిష్కారానికి వచ్చేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మానవ సంబంధ సమస్యలు, ఆస్తి వివాదాలు, కుటుంబ వివాదాలు మొదలైనవి మీడియేషన్ ద్వారా సమర్ధవంతంగా పరిష్కరించవచ్చని పేర్కొన్నారు.

# పుట్టిన బిడ్డకు తల్లిపాలు తాగించాలి

## -చిలకటోనిపల్లి, మోజర్లలో తల్లిపాల వారోత్సవాలు

**పెద్దమందడి నేటి ఫోకస్ న్యూస్:**



అప్పుడే పుట్టిన ప్రతి బిడ్డకు ముర్రు పాలు పట్టించాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగరాణి అన్నారు. శనివారం చిలకటోనిపల్లి, మోజర్ల గ్రామాలలో తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఆగస్టు ఒకటి నుండి 8 వరకు జరిగే తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా బాలింతలకు తల్లిపాలపై అవగాహన కల్పించారు. పుట్టిన బిడ్డకు ముర్రు పాలు పట్టించడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఏఎన్ఎం తారా దేవి, సుజాత లలిత అంగన్వాడీ టీచర్ మంజుల శారదా సువర్ణ ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఉద్యాన పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థి ఎంపిక



**పెద్దమందడి నేటి ఫోకస్ న్యూస్:** మండలంలోని మోజర్ల ఉద్యాన కళాశాలకు చెందిన ఉద్యాన డిప్లమా కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థి శివకుమార్ తెలంగాణ రాష్ట్ర స్థాయి షాట్ పుట్ పోటీలకు ఎంపిక అయ్యాడని కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పిడిగం సైదయ్య తెలిపారు.గత నెల 29న, వనపర్తిలో డాక్టర్ బాలకృష్ణయ్య క్రీడా మైదానంలో జిల్లాస్థాయి అథ్లెటిక్స్ లో పాల్గొని అండర్ 20 కేటగిరిలో షాట్ పుట్ విభాగంలో మొదటి స్థానంలో నిలిచి తెలంగాణ రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం జరిగిందన్నారు. ఆగస్టు 3, 4 తేదీలలో హనుమకొండ %జీచీ% మైదానంలో జరిగే అథ్లెటిక్స్ పోటీలలో పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో జరిగే పోటీలలో మంచి ప్రతిభ కనబరిచి జిల్లాకు, కళాశాలకు మంచి పేరు, ప్రతిష్టలు తీసుకురావాలని అన్నారు.కార్యక్రమంలో డాక్టర్ షహనాజ్. పాలిటెక్నిక్ ఓ ఎస్ ఏ విద్య, ఫిజికల్ డైరెక్టర్ మహేష్ లు పాల్గొన్నారు.



## యాపర్లలో బేస్మెంట్ చేసిన మూడు రోజులకే బిల్లు

### -యాపర్ల రాంరెడ్డి

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:** పెబ్బేరు మండలం యాపర్ల గ్రామంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి బేస్మెంట్ చేసిన మూడు రోజులకే లక్ష రూపాయలు లబ్ధిదారుల ఖాతాలో జమ అయ్యిందని పెబ్బేరు మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు యాపర్ల రామ్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. యాపర్ల గ్రామానికి చెందిన జొల్లు మన్నెమ్మకు ఎమ్మెల్యే మెగా రెడ్డి ఇందిరమ్మ ఇంటిని మంజూరు చేశారు. ఈ నేపథ్యంలో నిర్మాణం చేపట్టిన మూడు రోజుల్లోనే అధికారులు లక్ష బిల్లు చేసి లబ్ధిదారులకు భరోసా కల్పించడంతో రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వంపై ప్రజలకు మరింత నమ్మకం ఏర్పడిందని ఆయన తెలిపారు. ఎమ్మెల్యే మెగా రెడ్డి సహకారంతో గ్రామ అభివృద్ధికి మరింత కృషి చేయనున్నట్లు ఆయన తెలిపారు. లబ్ధిదారుకు మూడు రోజుల వ్యవధిలోనే బిల్లు వారి ఖాతాలో పడడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే మెగా రెడ్డికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



## ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ

### పేదింటికల నెరవేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వం

**సదాశివపేట : నేటి ఫోకస్ న్యూస్,ఆగస్టు 2:** సదాశివపేట పట్టణంలోని 17వ వార్డులో ఇందిరమ్మ గృహాలకు భూమి పూజ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మునిపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఎన్నికల్లో హామీ ఇచ్చిన మేరకు, పేదింటి వారి సొంతకలను నెరవేర్చిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే సాధ్యమైంది అన్నారు. లబ్ధిదారులయైన పోల రాధాబాయి కి లబ్ధిదారుల పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు ప్రసన్న శంకర్ గౌడ్, గుండు రవి, కాంగ్రెస్ నాయకులు హాజీ,రఘు, వసీం,షజ్జి, తుకారం, మధు, యాదగిరి, జావిద్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలి




### - మాజీ సైనికుడు సంతోష్ రెడ్డి

**నాచారం,నేటి ఫోకస్ న్యూస్,ఆగస్టు 2:** నాచారం ఇందిర పాఠశాలలో గురువారం జరిగిన ఇన్వెస్టిట్యూర్ సెర్మనీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ సైనికుడు సంతోష్ రెడ్డి, నాచారం పోలీస్ స్టేషన్ ఎస్ఐలు వెంకటయ్య, మైబెల్లి లు హాజరయ్యారు.ఈ సందర్భంగా విద్యార్థులకు హెడ్ బాయ్, హెడ్ గర్ల్ బ్యాడ్జెస్‌ను అందజేస్తూ నాయకత్వ బాధ్యతలు అప్పగించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న సంతోష్ రెడ్డి మాట్లాడుతూ, "విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలను అలవరచుకోవాలి. విద్యార్థులు తమ బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తించాలి. మంచి చదువుతో పాటు సమాజానికి మేలు చేసే వ్యక్తులుగా ఎదగాలి" అని సూచించారు.పాఠశాల ప్రిన్సిపాల్ షాహనాజ్ బేగం మాట్లాడుతూ, విద్యార్థులు క్రమశిక్షణతో తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలి. చదువుతో పాటు నాయకత్వ లక్షణాలను అభిరుచిగా అలవరచుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్స్ అన్వర్, అప్సర్, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వికలాంగుల సంక్షేమానికి చర్యలు తీసుకోవాలి

### - మంత్రి లక్ష్మణ్‌కు దళిత జన సమితి వినతి

**నేటి ఫోకస్ న్యూస్, నాచారం ఆగస్టు 2:**




దళిత జన సమితి వ్యవస్థాపకులు బొజ్జ యాదగిరి ఆధ్వర్యంలో ప్రతినిధులు సామాజిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌ను కలిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, వికలాంగుల సంక్షేమం కోసం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. కార్పొరేషన్ నిధులు నిజమైన లబ్ధిదారులకు అందించి, చిన్న పరిశ్రమల స్థాపనకు ఆర్థిక తోడ్పాటు కల్పించాలన్నారు. వెనుకబడిన వర్గాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. దీనికి మంత్రి లక్ష్మణ్ సానుకూలంగా స్పందించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో గుండె సంపత్, బొజ్జ రమేష్, భావనలపల్లి గంగాధర్, ఎద్దునూరి సంపత్, సయ్యద్ మాజిద్, కుమార్, గంధమాల కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ అసోసియేషన్ ఏకగ్రీవంగా ఎన్నికైన కలివేముల బక్కి బాలు

**ఫోకస్ న్యూస్ ప్రతినిధి ( సంగారెడ్డి జిల్లా) ఆగస్టు 2**



సంగారెడ్డి జిల్లా కంది మండలము ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ అసోసియేషన్ ఈరోజు జరిగిన నూతన బాడీ ని అందరి సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది మూడోసారి అధ్యక్షులు కలివేముల బక్కి బాలు ప్రధాన కార్యదర్శి ఆసిఫ్ కోశాధికారి అరవింద్ పిఆర్వో గౌస్ పాషా సంయుక్త కార్యదర్శి రాజు ఉపాధ్యక్షులు శ్రీకాంత్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన జిల్లా గౌరవనీయులు ఉప ఎండి గౌస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాందాపురం శ్రీకాంత్ గార్ల ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది

## భవిత కళాశాలలో డాక్టర్ బ్రహ్మం అవగాహన కార్యక్రమం




**ఫోకస్ న్యూస్ ప్రతినిధి( సంగారెడ్డి జిల్లా) ఆగస్టు 2**

నేటి తరానికి క్రమశిక్షణతో కూడిన చదువు అవసరం డాక్టర్ బ్రహ్మం భవిత కళాశాలలో విద్యార్థులకు డాక్టర్ బ్రహ్మం సార్ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో డాక్టర్ బ్రహ్మం సార్ విద్యార్థులకు చదువు క్రమశిక్షణ పెద్దవారితో ఎలా ఉండాలో తెలియజేయడం జరిగింది అలాగే తల్లిదండ్రులు యొక్క గొప్పతనాన్ని విద్యార్థులకు తెలియజేశారు విద్యార్థులు జీవితంలో అత్యున్నత స్థానంలో ఉండాలంటే లక్ష్యంతో ముందుకు సాగాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కరస్పాండెంట్ బాలరాజు మధుకర్ రెడ్డి రాజు భవిత కళాశాల అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.